క్లుప్తంగా

బాణసంచా విక్రయదారులు నిబంధనలు పాటించాలి



దుకాణదారులకు సూచనలిస్తున్న కంభం సీఐ మల్లిఖార్జున

కంభం: బాణసంచా విక్రయదారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కంభం సీఐ కె.మల్లిఖార్జున సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన దీపావళి దుకాణాలను ఆదివారం అధికారులతో కలసి ఆయన పరిశీలించారు. దుకాణాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర అంశాలపై దుకాణదారులకు అవగాహన కల్పించారు. ఆయన వెంట తహసీల్దార్ వి.కిరణ్, ఇన్చార్జ్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



అంకభూపాలెంలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

అర్థవీడు: మండల కేంద్రమైన అర్థవీడులో, అంకభూపాలెం, పాపినేనిపల్లి గ్రామాల్లో ఆదివారం సందర్భంగా అమ్మవారి ఆలయాల్లో భక్తులు విశేష పూజలు నిర్వహించారు. పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూల మాలలతో అలంకరించారు. భక్తి శ్రద్ధలతో భక్తులు కాయ కర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు.

వైఎస్సార్ సీపీలో మార్కాపురం నేతలకు పదవులు

మార్కాపురం:

వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆ పార్టీ జిల్లా అనుబంధ విభాగాల కమిటీల్లో మార్కాపురం నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులను నియమించారు. జిల్లా యూత్ వింగ్ కమిటీ జనరల్ సెక్రటరీలుగా షేక్ ఫిరోజ్, కె.రామాంజనేయరెడ్డి, పాతకోట వెంకటరెడ్డి, గాయం కనక నాగేంద్రరెడ్డికి పదవులు దక్కాయి. జిల్లా మహిళా విభాగంలో గుంటూరు అనూరాధ, సయ్యద్ మల్లిక, రైతు విభాగంలో కె.బ్రహ్మారెడ్డి, కుందురు సత్యనారాయణరెడ్డి, ఎం.కొండారెడ్డి, బొగ్గు సత్యనారాయణరెడ్డి, పొందుగుల శ్రీనివాసరెడ్డి, ఉమ్మారెడ్డి భూపాల్‌రెడ్డికి పదవులు లభించాయి. బీసీ సెల్ కమిటీలో జనరల్ సెక్రటరీలుగా బుర్రి చిన్న వెంకటేశ్వర్లు, చాతరాజుపల్లి శ్రీనివాసులు, నాలి కొండయ్య యాదవ్, వై.శ్రీను, చెవుల రమేష్‌కు పదవులు దక్కాయి. అంగన్‌వాడీ వింగ్ కమిటీలో కె.దుర్గ, పి.విజయలక్ష్మి, సానికొమ్ము బాజీలక్ష్మి, బొర్రా నీలిమకు పదవులు లభించాయి. ఎస్సీ సెల్ కమిటీలో ఉపాధ్యక్షునిగా కె.నరసింహారావు, జనరల్ సెక్రటరీగా కందుల తిరుపాలు, పల్లెపోగు ఎబినేజర్, పి.అడివయ్య, జమ్ములమూడి ఇజ్రాయేల్, మల్లెల యేబుకు పదవులు వచ్చాయి. ఎస్టీ సెల్ కమిటీలో నల్లబోతుల నారాయణ, పాలపర్తి నాగరాజు, స్టూడెంట్స్ వింగ్ కమిటీలో జిల్లా ఉపాధ్యక్షులుగా గుంటక అంజిరెడ్డి, సింగారెడ్డి గాలిరెడ్డి, ఎస్కే బాజీకి పదవులు లభించాయి. మైనార్టీ సెల్ కమిటీలో ఎస్కే రహమతుల్లా, ఎస్కే అజీజ్ బాషా, ముల్లా జాకీర్ హుస్సేన్, ఎస్కే అక్బర్ అలీ, జిల్లా బూత్ కమిటీ విభాగంలో గుంటక శివారెడ్డి, కోటపాటి ప్రసాద్‌రెడ్డి, క్రిస్టియన్ మైనార్టీ కమిటీ సెల్‌లో మల్లాపురం ఉత్తమ్‌కుమార్, యద్దనపూడి గురవయ్య, ఎం.ఏసురత్నంకు పదవులు లభించాయి. కల్చరల్ విభాగంలో నడికట్టు వెంకట రమణారెడ్డి, డాక్టర్స్ విభాగంలో జిల్లా ఉపాధ్యక్షునిగా డాక్టర్ సయ్యద్ మగ్బుల్ బాషా, సయ్యద్ మౌలాలీ, గజ్జలకొండ వెంకటేశ్వర్లుకు పదవులు లభించాయి. ఎంప్లాయీస్ పెన్షనర్స్ విభాగంలో జీఆర్‌కేబీ శేషగిరిరావు, సయ్యద్ సుభానీ, వాకిచర్ల శేషసాయి, ఆరికట్ల గోపాల్‌రెడ్డి, గ్రీవెన్స్‌సెల్ కమిటీలో దొంత నాగరాజప్పగౌడ్, ఎస్కే రబ్బానీ, ఐ.వెంకటేశ్వరరెడ్డి, గుమ్మా ఏడుకొండలు, ఐటీవింగ్ కమిటీలో కె.వెంకటేశ్వరరెడ్డి, కొమ్మునూరి వెంకటరావు, జిల్లా లీగల్‌సెల్ ఉపాధ్యక్షులుగా గెల్లి చౌడేశ్వరరావు, ఏరువ వెంకటేశ్వరరెడ్డి, ఎంవీ రమణ కిశోర్, ధర్నాసి రామారావుకు పదవులు లభించాయి. మున్సిపల్ విభాగంలో జనరల్ సెక్రటరీగా జీ శ్రీనివాసులు, సీహెచ్ ముసలారెడ్డి, ఎం.రామిరెడ్డి, పంచాయతీరాజ్ వింగ్ కమిటీలో గాయం వెంకటేశ్వరరెడ్డి, జంకె మోహన్‌రెడ్డి, ఉన్నం శ్రీనివాసులు, బాసాని గాలిరెడ్డికి కార్యదర్శి పదవులు లభించాయి. జిల్లా పబ్లిసిటీ విభాగంలో ఆర్.వెంకటరెడ్డి, షేక్ జిలానీ, ఏ శ్రీనివాసరాజు, ఇమ్మడి శ్రీరాములు, ఆర్‌టీఐ వింగ్ విభాగంలో తుమ్మా వెంకటరెడ్డి, ఎం.శ్రీనివాసరెడ్డి, పొన్నపాటి శ్రీనివాసరెడ్డి, బత్తుల సుబ్బారెడ్డికి పదవులు వచ్చాయి. సోషల్ మీడియా విభాగంలో సీహెచ్ వెంకటేశ్వరరెడ్డి, ముల్లా ఖాదర్‌బాషా, నడికట్టు అంజిరెడ్డి, దగ్గుల సాగర్‌రెడ్డి, సీహెచ్ పెద్దిరాజు, ఎస్కే రెహమాన్‌కు పదవులు లభించాయి. వాణిజ్య విభాగం కమిటీలో జిల్లా ఉపాధ్యక్షులుగా యక్కలి శేషగిరి, కార్యదర్శిగా పానుగంటి మురళి, కనమర్లపూడి వెంకట సుబ్బారావు, ఎస్.జనార్ధన్‌రావు, బచ్చు జనార్దన్, వలంటరీస్ వింగ్ కమిటీల్లో కళ్లం సుబ్బారెడ్డి, పెనుగొండ పవన్‌కుమార్, కె.శివారెడ్డి, మాకం కోటేశ్వరరావు, వీవర్స్ వింగ్ కమిటీలో షేక్ కరీముల్లా, వై.బాలచెన్నయ్య, పి.చెన్నకేశవులు, వైఎస్సార్ టీయూసీ కమిటీల్లో నూనె శివారెడ్డి, గుంటక వెంకటరెడ్డి, గన్నా వెంకటేశ్వర్లుకు పదవులు లభించాయి.



అన్నా రాంబాబును సన్మానిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పార్టీ అభివృద్ధికి కృషి చేయండి : అన్నా రాంబాబు

వైఎస్సార్ సీపీలో పదవులు పొందిన వారు పార్టీ అభివృద్ధికి కృషిచేస్తూ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు కోరారు. పార్టీలో పదవులు పొందిన షేక్ మహబూబ్‌బాషా, ఆర్‌వీ రమణ, సత్యనారాయణ తదితరులు అన్నా రాంబాబును కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సలీమ్, నాయకులు గౌస్ మొహిద్దీన్, సయ్యద్ గఫూర్, షేక్ మహమ్మద్ రఫీ, కమలాపురి శ్రీనివాస్ పాల్గొన్నారు.

జిల్లా అనుబంధ విభాగ కమిటీల ఎంపిక

బేస్తవారిపేట: వైఎస్సార్ సీపీ జిల్లా అనుబంధ విభాగ కమిటీలను పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రకటించారు. వైఎస్సార్‌సీపీ ప్రకాశం జిల్లా యూత్ వింగ్ జనరల్ సెక్రటరీగా బండ్లమూడి వెంకటరాజయ్య, సెక్రటరీలుగా కొండా శివశంకర్‌రెడ్డి, శిరిగిరి రమేష్, మహిళా విభాగంలో జనరల్ సెక్రటరీగా చిలకల జయమ్మ, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీలుగా మునగాల వసంత, బండారు శిరీషా, రైతు విభాగం జనరల్ సెక్రటరీగా పూలి రామకృష్ణారెడ్డి, సెక్రటరీగా పోతిరెడ్డి రంగారెడ్డి, మోటాటి నారాయణరెడ్డి, సీహెచ్ బాల గురవయ్య, బీసీ సెల్ జనరల్ సెక్రటరీగా సారె జనార్ధన్ నాయుడు, సెక్రటరీగా పండనబోయిన శ్రీనివాసులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా మర్రి పెద్దన్న, జింకా గోపాల్, అంగన్‌వాడీ వింగ్ జనరల్ సెక్రటరీగా బంగారు రత్నాలు, సెక్రటరీగా నేదురపల్లి జశ్వంతి, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా బెజవాడ మరియమ్మ, బండారు జయమ్మ, ఎస్సీ సెల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా సారెపల్లి సాల్మోన్ రాజు, జనరల్ సెక్రటరీగా నల్లగొండ ఎలియా, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లుగా గంటా వెంకటయ్య, దాసరి సురేష్, జిల్లా ఎస్టీ సెల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా పీ నడిసి రామయ్య నాయక్, జనరల్ సెక్రటరీగా అమ్మగారి ఆనందరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లుగా ఉదయగిరి పోలయ్య, ఆర్ చిన్న కాశి నాయక్, జిల్లా స్టూడెంట్ వింగ్ కమిటీ జనరల్ సెక్రటరీగా ఎం కాశీవిశ్వనాథ్, సెక్రటరీగా యడమలకంటి దిలీప్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లుగా తమ్మినేని అవినాష్‌రెడ్డి, గడ్డం రాజు, మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీగా షేక్ జాకీర్ హుస్సేన్, సెక్రటరీగా షేక్ అబ్దుల్ రబ్బానీ, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లుగా షేక్ హరుణ్ రోషీద్, దూదేకుల ఖాజామీయా, జిల్లా బూత్ కమిటీ జనరల్ సెక్రటరీగా సూరా పాండు రంగారెడ్డి, సెక్రటరీగా కొండా రఘునాథరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లుగా డీ బ్రహ్మం, బీ వెంకటేశ్వరరెడ్డి, క్రిస్టియన్ మైనార్టీ సెల్ సెక్రటరీగా పల్లె బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా గుర్రం ఆనంద్, దివ్యాంగుల విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా జీ స్వరూప్ కుమార్, అంబడిపూడి రాజు, డాక్టర్ వింగ్ జనరల్ సెక్రటరీగా అన్నెం శేషారెడ్డి, సెక్రటరీగా రామలింగారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లుగా సయ్యద్ హయత్ బాషా, జీఎస్‌కే సుభాన్, ఉద్యోగులు-పెన్షనర్స్ వింగ్ సెక్రటరీగా ఎస్ కాశయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లుగా ఏ వెంకటేశ్వర్లు, చల్లా వెంకటేశ్వర్లు, జిల్లా గ్రీవెన్ సెల్ కమిటీ జనరల్ సెక్రటరీగా ఈ పీరయ్య, సెక్రటరీగా నాగిరెడ్డి లక్ష్మీరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లుగా కొండా వెంకటరెడ్డి, నేలటూరి రవీంద్రారెడ్డి, జిల్లా ఐటీ వింగ్ కమిటీ జనరల్ సెక్రటరీగా వీ వెంకట్రామిరెడ్డి, సెక్రటరీగా ఎం నారాయణరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా లక్కమనేని రాము, నంద్యాల శివశంకర్‌రెడ్డి, జిల్లా లీగల్ సెల్ కమిటీ సెక్రటరీగా దేవరకొండ వెంకట్, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా కే రవి ప్రకాష్‌బాబు, మున్సిపల్ వింగ్ జనరల్ సెక్రటరీగా పాలుగుళ్ల నరసింహారెడ్డి, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీలుగా బందేల బాస్కర్, ఉండేలా గోపాల్‌రెడ్డి, పంచాయతీరాజ్ వింగ్ జనరల్ సెక్రటరీగా టీవీఎస్‌పీ శర్మ, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లుగా పీలుగుళ్ల రంగస్వామిరెడ్డి, ఎదురు శ్రీనివాసరెడ్డి, పబ్లిసిటి వింగ్ జనరల్ సెక్రటరీగా చేదుళ్ల వెంకట రమణారెడ్డి, సెక్రటరీగా బొల్లా జనార్ధన్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లుగా రెడ్డి భాస్కర్‌రెడ్డి, చల్లా వెంకటరావు, ఆర్టీఐ వింగ్ జనరల్ సెక్రటరీగా ఈద సుభాష్, సెక్రటరీగా వైజా నారాయణరెడ్డి, సోషల్ మీడియా వింగ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లుగా టీ కోటేశ్వరరెడ్డి, యు సుధాకర్‌రెడ్డి, యువజన విభాగం కమిటీ జనరల్ సెక్రటరీగా గర్రె వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటీవ్ మెంబర్‌లుగా నేరేళ్ల సురేష్‌బాబు, మానుకొండ ప్రసాద్, వలంటీర్స్ వింగ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ జీ బాలరంగయ్య, షేక్ ఖాజా హుస్సేన్, వీవర్స్ వింగ్ సెక్రటరీగా సుగ్గం పుల్లయ్య, సెక్రటరీగా పీ చౌడయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా కే నాగ రమేష్, గంజి ప్రసాద్, వైఎస్సార్‌టీయూసీ సెక్రటరీగా సూరె వెంకట కాశీ మారుతీ రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా టీ హుస్సేన్ పీరా, ఎస్ సత్యనారాయణలను నియమించారు.

భక్తులతో పులకించిన చినారికట్ల

- వైభవంగా అంకమ్మ, గంగమ్మ, పోతురాజుస్వామి ఉత్సవం

కొనకనమిట్ల: మండలంలోని చినారికట్ల గ్రామంలో మూడు రోజులుగా అంకమ్మతల్లి, గంగమ్మతల్లి, పోతురాజుస్వామి నూతన ఆలయ, విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం మేళతాళాలు, భక్తుల కోలాహలం, జయజయ ధ్వానాలతో అమ్మవార్లకు పూజలు చేశారు. ప్రతిష్ఠ మహోత్సవాలను పురస్కరించుకుని వందలాదిగా వచ్చిన భక్తులతో చినారికట్ల గ్రామం పులకించింది. సాయంత్రం దేవతామూర్తులకు గ్రామస్తులు కుంకుమ బండ్లు కట్టి భారీ ఎత్తున ఉత్సవం నిర్వహించారు. భక్తుల కోలాహలం నడుమ ఉత్సవం హోరెత్తింది. ఉత్సవాలకు ఉభయదాతలతో పాటు బంధుమిత్రులు తరలి రావడంతో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నైవేద్యాలు సమర్పించి అమ్మవార్లను దర్శించుకున్నారు.





అలంకరణలో అంకమ్మతల్లి, పోలేరమ్మతల్లి



కుంకుమ బండి ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

పాకల బీచ్‌కు బస్ సర్వీసులు ప్రారంభం

మార్కాపురం: పర్యాటక ప్రేమికుల కోసం మార్కాపురం నుంచి సింగరాయకొండ మండలంలోని పాకల బీచ్‌కు బస్ సర్వీసులు ఏర్పాటు చేయడం అభినందనీయమని మార్కాపురం సీఐ సుబ్బారావు అన్నారు. మార్కాపురం డిపో నుంచి ప్రతి ఆదివారం ఉదయం 8 గంటలకు పాకల తీరానికి ఏర్పాటు చేసిన బస్ సర్వీసును డిపో మేనేజరు ఏఎస్ నరసింహులతో కలిసి ఆదివారం సీఐ ప్రారంభించారు. ఈ సర్వీసును ప్రజలు ఉపయోగించుకోవాలని డిపో మేనేజర్ కోరారు. మళ్లీ మధ్యాహ్నం 3 గంటలకు తిరుగు ప్రయాణమవుతుందని చెప్పారు. కార్యక్రమంలో అసిస్టెంటు డిపో మేనేజర్ ధనలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



అనుమలవీడు జెడ్పీ స్కూల్‌లో సమావేశమైన పూర్వ విద్యార్థులు

రాచర్ల: మండలంలోని అనుమలవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1978–79లో పదో తరగతి చదువుకున్న వారు ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. 46 ఏళ్ల తరువాత ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్న మిత్రులు ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆటపాటలతో ఆనందంగా గడిపారు. తమకు విద్య నేర్పించిన గురువులు వెంకటసుబ్బారెడ్డి, పీరారెడ్డి, సైదన్న, శ్రీనివాస బాబురావులకు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనుమలవీడు గ్రామానికి చెందిన వంద సంవత్సరాలు నిండిన షేక్.పల్నాటి సుభాహన్, హనిఫాబీ దంపతులను పూర్వ విద్యార్థులు కలిసి పూలమాలలతో సన్మానం చేశారు. అనంతరం అందరూ సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు విశ్రాంత ఎస్సైలు షేక్.పల్నాటి మహబుబ్ బాష, ఖాశింపీరా, మాజీ సైనికుడు చిట్టెం జేమ్స్, ఇస్రో సైంటిస్టు వైవి.నారాయణ, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రామసుబ్బారెడ్డి, భాస్కర్‌రెడ్డి, పాలుగుళ్ల సుధాకర్‌రెడ్డి, వేమిరెడ్డి శివరామిరెడ్డి నేతృత్వం వహించారు.

షాక్ కొడుతున్న దీపావళి టపాసుల ధరలు !

కంభం: దీపావళి పండుగకు టపాసులు కొనుక్కుందామని దుకాణాల వద్దకు వెళ్లిన ప్రజలకు ధరలు షాక్ కొడుతున్నాయి. కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దుకాణాల ఏర్పాటుకు అధికారులు అనుమతులివ్వడంతో అక్కడ 6 దుకాణాలు ఏర్పాటు చేశారు. గతేడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది అనుమతులకు ఎక్కువ ఖర్చయిందని ఒక్కో దుకాణానికి అనుమతుల కోసం రూ.60 నుంచి రూ.80 వేల వరకు చెల్లించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆ లోటును భర్తీ చేసుకోవడం కోసం టపాసుల ధరలను అమాంతం పెంచేశారు. దీంతో పిల్లలను తీసుకొని దుకాణాల వద్దకు వెళ్లిన తల్లిదండ్రులకు రూ.5 వేలు పెట్టినా కవర్ కూడా నిండటం లేదని వాపోతున్నారు. దుకాణాల వద్ద నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.